ప్రజాశక్తి

ఆదివారం 24 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడలో ఏర్పాటు చేసిన మానవహారంలో అంగన్వాడీలు

అంగన్వాడీల సమ్మెకు పెరుగుతున్న మద్దతు

మద్దతు తెలుపుతున్న డివైఎఫ్‌ఐ నేతలు

మానవహారాలతో నిరసన

(వార్తలు లోపలి పేజీల్లో)

మచిలీపట్నంలో మెడలో పూలదండలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఎసి మరుగు దొడ్లకు శ్రీకారం

- సులభ్ కాంప్లెక్స్‌తో వియంసి ఒప్పందం
- తొలుత రెండు నిర్మాణానికి చర్యలు
- ప్రాజెక్టుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- తెరపైకి పబ్లిక్ టాయిలెట్ల దత్తత

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ నరగరంలో ఇప్పటికే పింక్ టాయిలెట్లకు శ్రీకారం చుట్టిన విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మరో సరికొత్త ప్రజా మరుగు దొడ్లను అందుబాటులోకి తెచ్చేందుకు అడుగులు వేస్తోంది. నూతనంగా ఎయిర్ కండిషన్డ్ పబ్లిక్ టాయిలెట్లను నిర్మించి అందుబాటులోకి తేనుంది. తొలుత రెండింటిని నిర్మించాలని వియంసి అధికారులు నిర్ణయించారు. వినోద థియేటర్, మహంతి మార్కెట్ల వద్ద వీటిని ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వం కూడా వీటి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆరు మాసాల్లో పూర్తి స్థాయి సదుపాయాలతో అందుబాటులోకి తేనున్నారు. మరుగు దొడ్ల నిర్మాణాలు, నిర్వహణలో అనుభవం కలిగిన సులభ్ కాంప్లెక్స్ ఇంటర్నేషనల్ సంస్థకు ఈ నిర్మాణాలను అప్పగించనున్నారు. ఆ మేరకు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సులభ్ కాంప్లెక్స్ ఇంటర్‌నేషనల్ సంస్థతో ఒప్పందం (ఎంఒయు) కూడా కుదుర్చుకున్నట్లు తెలిసింది. విజయవాడ నగరంలో బహిరంగ మల విసర్జనను పూర్తి స్థాయిలో నివారించేందుకు వియంసి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నూతన మరుగు దొడ్ల నిర్మాణాల వైపు దృష్టి సారించారు. మరోవైపు స్వచ్ఛ మరుగుదొడ్డి అభియాన్ కింద బహిరంగ మల విసర్జనను నిర్మూలించాలని, దీనికి ప్రజా టాయిలెట్ల వినియోగించుకోవాలనే అంశాన్ని నొక్కి చెబుతూ ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఇదిలా ఉంటే ఇటీవల మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పింక్ టాయిలెట్ల ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని వియంసి యోచిస్తోంది. వాటి మీద వ్యాపార ప్రకటల వేసుకునేందుకు అనుమతులు ఇవ్వనున్నారు. తద్వారా ఇన్‌కమ్ జనరేట్ చేసుకోవాలని చూస్తున్నారు. మరో వైపు ప్రజా మరుగు దొడ్ల దత్తత అనే సరి కొత్త కాన్‌సెప్ట్‌ను తెరపైకి తేనున్నారు. పబ్లిక్ టాయిలెట్లను దత్తత ఇవ్వనున్నారు. దీని కోసం కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీవోల గురించి అన్వేషిస్తున్నారు. దత్తత తీసుకున్న సంస్థలు వాటి నిర్వహణ అంతా చూసుకోనున్నాయి. దీంతోపాటు బహిరంగ మల విసర్జన అరికట్టడం, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిశుభ్రత తదితర అంశాలపై ఈ సంస్థలు అవగాహన కూడా కల్పించనున్నాయి. ప్రముఖ వైద్యులు, రెడ్‌క్రాస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి సమరం బెంజ్‌సర్కిల్ సమీపంలోని పింక్ టాయిలెట్‌ను దత్తత తీసుకున్నారు. వీరితో పాటుగా ట్రెండ్‌సెట్ మాల్ కూడా ఇదే టాయిలెట్‌ను దత్తత తీసుకుంది. సందర్శకులకు అవగాహన కల్పించేందుకు యాజమాన్యం మాల్‌లో స్టాల్‌ను కూడా ఏర్పాటు చేసింది. అంతేకాకుండా ప్రజా మరుగుదొడ్లను ఉపయోగించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ఎన్‌జీవో సంస్థలతో కూడా భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. దీంతోపాటు రెడ్‌ఎఫ్‌ఎమ్‌ను కూడా భాగస్వామిగా చేయనున్నారు.

ఐజిఎంసి స్టేడియంలో జరిగిన 'వ్యూహం' చిత్రం ప్రీ రిలీజ్ వేడుకల్లో చిత్ర బృందం, మంత్రులు, ఎంఎల్‌ఎలు; కార్యక్రమంలో మాట్లాడుతున్న చిత్ర దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ (అంతర్‌చిత్రంలో)

'వ్యూహం'ను ఎవరూ ఆపలేరు

ప్రీ రిలీజ్ వేడుకల్లో దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలాగైనా వ్యూహం సినిమాను ఆపాలని కొందరు అనుకుంటున్నారని, కానీ అది ఎవరికీ సాధ్యం కాదని పలువురు వైసిపి నేతలు అన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్న విజయాన్ని కూడా ఎవరూ ఆపలేరన్నారు. ప్రముఖ దర్శకులు రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన "వ్యూహం" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆర్‌కె.రోజా, జోగి రమేష్, అంబటి రాంబాబు, ఎంపి నందిగం సురేష్, శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనురు గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ మాట్లాడుతూ ప్రజలకు నిజం తెలియ చేయాలని రామ్‌గోపాల్ వర్మ 'వ్యూహం' సినిమా తీశారన్నారు. సినిమాను ఆపేందుకు చాలా ప్రయత్నాలు చాలా మంది చేశారన్నారు. ప్రజలంతా ఈచిత్రాన్ని తప్పకుండా చూడాలన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ బెజవాడ గడ్డ మీద పుట్టిన

(మిగతా 6లో)

న్యాయవాదుల దీక్షలకు కెవిపిఎస్, దళిత సంఘాల మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ : ఎపి భూ హక్కుల చట్టం-2022ను రద్దు చేయాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), పలు దళిత సంఘాల నేతలు మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 అక్టోబర్ 31 నుంచి అమల్లోకి తెచ్చిన జీవో 512 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన విజయవాడ కోర్టుల వద్ద న్యాయవాదులు చేపట్టిన దీక్షలను శనివారం కెవిపిఎస్, దళిత సంఘాల నేతలు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, సహాయ కార్యదర్శి జి.నటరాజు, ఉపాధ్యక్షురాలు గోనుగుంట్ల అరుణ, చింతల శ్రీనివాస రావు, రెల్లి కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి నాగేంద్రరావు, దళిత జాగతి సేన రాష్ట్ర అధ్యక్షులు కాసాని గణేష్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

న్యాయవాదులకు దీక్షలకు మద్దతు తెలుపుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి జి.నటరాజు తదితరులు

కైకాల కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : నవరస నటనా సార్వభౌముడు, మాజీ ఎంపి కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహ ఆవిష్కరణ శనివారం గుడివాడలో ఘనంగా నిర్వహించారు. కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహాన్ని మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎంఎల్ఎ కొడాలి నాని ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కైకాల వర్ధంతి సందర్భంగా కాపు సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గుడివాడలో ప్రస్థానం ప్రారంభించిన కైకాల 800 చిత్రాల్లో నటించి లెజెండ్‌గా ఎదిగారని కొనియాడారు. ఆ తర్వాత ఎంపి అయ్యారని అన్నారు. కళా రంగంలో ఓనమాలు నేర్చుకున్న కైకాల విగ్రహాన్ని గుడివాడలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కైకాల భార్య నాగేశ్వరమ్మ, కుమారులు లక్ష్మీనారాయణ, వెంకట రామారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, కాపు సేవా సమితి అధ్యక్షుడు నల్లగంచు వెంకట రాంబాబు, సినీ నిర్మాత కైకాల నాగేశ్వరరావు, నాయకులు పాలేటి చంటి, ఆళ్ల చెన్నకేశవరావు, సుంకర గాంధీ, పంచకర్ల వెంకట్, పొన్నూరు రామకష్ణ, అడబాల అప్పారావు, తోట శివాజీ, పత్తివాడ చిన్నారి, రంగనాయకమ్మ, మట్టా రాజా, కైకాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గుడివాడలో జరిగిన కైకాల విగ్రహావిష్కరణలో ఎంపి బాలశౌరి, ఎంఎల్‌ఎ కొడాలి, కైకాల కుటుంబం

మానవహారం, ప్లేట్లు మోగిస్తూ నిరసన

అంగన్వాడీల సమ్మెకు పెరుగుతున్న మద్దతు

అంగన్వాడీలు 12 రోజులుగా పలు రూపాల్లో నిరసనలు తెలుపుతూ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చీమకుట్టినట్లైనా లేకుండా ఉంటోంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు, ఆయాలు కోరుతూ ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. అయినా మాకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆపబోమంటూ సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. పలువురు వీరికి మద్దతు ఇస్తూనే ఉన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ : అంగన్వాడీల సమ్మెను పరిష్కరించాలని ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకోవాలని సిఐటియు అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. శనివారం నాటికి అంగన్వాడీ ల సమ్మె 12వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలు భారీ సంఖ్యలో మానవహారం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన నినాదాలు హోరెత్తాయి. విజయవాడ ధర్నా చౌక్‌లో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరింది. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా వచ్చిన వందలాది మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు అలంకార్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, అధ్యక్షులు టి గజలక్ష్మీ, ఇతర నాయకులు నేతృత్వం వహించి నిర్వహించారు. సమ్మెలో ఉన్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు సంఘీబావాన్ని తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, జి.రామన్న, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.కృష్ణ, నాగేశ్వరరావు మద్దతునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తానేటి విజయ సుగుణ కుమారి, లాహోరి జ్వాలా నరసింహారావు, ఇతర నాయకులు, కాంట్రాక్ట్ ఔస్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.బాబూరావు సంపూర్ణ మద్దతు తెలిపి, సమ్మెలో పాల్గొన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.దుర్గారావు సమ్మెను ప్రారంభించి మద్దతు తెలిపారు. ఐఎఫ్‌టియు, ఫెన్షనర్స్ సంఘం నాయకులు ఎంఎన్‌పాత్రుడు మద్దతునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, రామన్న మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించక పోతే అన్ని సంఘాలు, రాజకీయపక్షాలు రంగంలోకి వస్తాయని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వినూత్న రీతిలో అమ్మోరు అవతారం ఎత్తి రాష్ట్ర ప్రభుత్వం తమ సమ స్యలను పరిష్కరించేలా చూడాలి అంటూ నినాదాలు చేశారు. తిరువూరు తహాశీల్దార్ కార్యాల యం నుండి కొంతమంది వేప మండలతో స్టీల్ ప్లేట్లు మోగించుకుంటూ ఐసిడిఎస్ కార్యాలయానికి ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పి.పద్మావతి, ఎన్.నాగమణి, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరావు ఆకుల రవి ఎస్.వి భద్రం తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ, టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. తిరువూరు తహాశీల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరువూరు నియోజవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, నాయకులు వాకధాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. **నందిగామ :** అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నందిగామలో ప్లేట్లు మోగిస్తూ నిరసన తెలియజేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మాజీ కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. **జగ్గయ్యపేట టౌన్:** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరింది. తహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమస్యలు పరిష్కరించండి మహా ప్రభో అంటూ కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు డప్పు కళాకారుల సంఘం, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపాయి. డబ్బు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కుటుంబరావు ఆధ్వర్యంలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ మద్దతు తెలిపారు. **మైలవరం :** అంగన్వాడీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రశిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ శరణు చిత్రపటానికి శనివారం మైలవరంలో అంగన్వాడీలు చెప్పులదండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి కె.బాలకష్ణ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అందరి పోరాటాలకు మద్దతు

ప్రజాశక్తి వీరులపాడు : రైతులు ఎదుర్కొన్న సమస్యలతో పాటు, అంగన్వాడీ, సర్వ శిక్ష అభియాన్ వివిధ రంగాల్లో సమస్యలపై పోరాటాలు చేస్తున్నవారిని గుర్తించి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ కోరారు. అంగన్వాడీ నిర్వహిస్తున్న పోరాటానికి పూర్తిగా మద్దతు తెలిపి వారికి అండగా ఉంటామని తెలిపారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు. మండలంలో సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం లాల్ అహ్మద్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కళ్యాణ్ మాట్లాడారు. వారి పోరాటాలకు పూర్తిగా మద్దతు తెలిపి వారికి అండగా ఉంటామని తెలిపారు. తుపాను కారణంగా నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోడూరు పిచ్చేశ్వరరావు ప్రభాకర్‌రావు, మండల కార్యదర్శి చాట్ల రవి పాల్గొన్నారు

కృష్ణానదిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కొత్తపేటలో ప్రమాదవ శాత్తూ కాలుజారి వ్యక్తి మృతి చెందారు. గ్రామానికి చెందిన. ముప్పాళ్ళ మరియదాసు (40) అనే వ్యక్తి శుక్రవారం పశువులు మేపేందుకు గేదెలను తోలుకొని కష్ణా నది వైపు వెళ్ళాడు. నదిలో నీటిపాయ దాటుతుండగా ప్రమాదవ శాత్తూ కాలుజారి గల్లంతయ్యారు. నీటి మడుగులో కాలు ఆనక మునిగి గల్లంతయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వగా గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం మృతదేహం లభ్యమవడంతో పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమాజం పట్ల అవగాహన అవసరం

విస్సన్నపేట : మండలంలోని శ్రీశ్రీ విద్యాసంస్థలో శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యవసాయం పట్ల రైతుల పట్ల అవగాహన కల్పించారు. ఆధ్యాత్మిక విషయాలలో కూడా పిల్లలకు అవగాహన ఉండాలని సెమీ క్రిస్టమస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఆర్‌డిఒ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఓటు వేసే విధానంపై ఏవో రాజ్ కిషోర్, ఆర్ఐ వేణుకుమారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇవిఎం, వివి ప్యాటులపై ఎలా ఓటు వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్యామల, జూనియర్ అసిస్టెంట్ సింగ్ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి - తిరువూరు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ కరపత్రాలను తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుశీలరావు ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం.సోమేశ్వరావు మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీల్లో కాకినాడలో రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదని, అర్హులైన విద్యార్థులకు విద్యా పథకాలు వర్తింపజేయడం లేదన్నారు. ఈ మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమంపై ప్రణాళిక రూపొందించినట్లు అయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మోహన్ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

మారథాన్ 3కె ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : నియోజక వర్గ స్థాయిలో తిరువూరులో అధికారులు నిర్వహించిన మారథాన్ త్రికే ర్యాలీని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఎల్లవేళలా ఉండాలంటే వ్యాయామం ఎంతో అవసరమని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం తిరువూరు పట్టణంలో అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

26 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

ఈ నెల 26 నుంచి ప్రారంభమవుతున్న మునిసిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా మునిసిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్ధానం మేరకు ఆప్కాస్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని, సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికై జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులు కోరుతున్నారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు కోసం డిసెంబర్ 26 నుండి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సర్కిల్ -1 గౌరవాధ్యక్షులు, సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు పిలుపునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 37వ డివిజన్ కార్మికుల సమావేశం శనివారం కాళేశ్వరావు మార్కెట్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ వన్ అధ్యక్షులు ఉయ్యాల ఏడుకొండలు, రాంబాబు, రవణమ్మ, శివయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 26 నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను మునిసిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం మునిసిపల్ కార్మికుల్లో వివిధ రూపాల్లో ప్రచారం విస్తృతంగా జరిగింది. కృష్ణలంక, రాణిగారితోట ఏరియాల్లోని కార్మికుల మస్టర్‌పాయింట్స్, రాణిగారితోట మలేరియా ఐదో నెంబర్ ఆఫీసు వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేస్తూ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు తూర్పు సిటీ అధ్యక్షులు విబి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివశంకర్, మునిసిపల్ మలేరియా డిపార్ట్‌మెంట్ కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు :** సిఐటియు అధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ కార్మికులు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన మెయిన్ రోడ్డు చీరాల సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో కొండపల్లి మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని కోరుతూ 26 నుండి జరిగే సమ్మె ను జయప్రదం కోరుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీస్ వద్ద కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ వర్కర్స్ మధు, కొండా, శాంతి, నాగేశ్వరరావు, కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ దేవుళ్ళు రమణ పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి మైలవరం : మండలంలోని కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘంలోని పాల ఉత్పత్తిదారులకు శనివారం సాయంత్రం బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం కొత్తగూడెం అధ్యక్షులు అప్పిడి సాంబి రెడ్డి మాట్లాడుతూ రూపాయికి పది పైసలు చొప్పున రూ.3.18 లక్షలు 249 మందికి పంపిణీ చేశామన్నారు. సంఘప్రథమ స్థానంగా పల్లె పోగు నాగేషు, బి.ముత్తారెడ్డిలు ద్వితీయ స్థానం పొందారన్నారు. పాడి రైతులు కొత్తగూడెం పాల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరి రామిరెడ్డి, మైలవరం క్లస్టర్ మేనేజర్ యశ్వంత్, వేతన కార్యదర్శి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాడి రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీల గొంతు నొక్కుతారా?

ప్రజాశక్తి- నందిగామ : ప్రభుత్వం ఆఖరికి అంగన్వాడీ టీచర్ల, ఆయాల గొంతు నొక్కుతుందా? అంటూ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య మండిపడ్డారు. శనివారం ఆయన నందిగామలో విలేకరులతో మాట్లాడుతూ అరకొర వేతనాల అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా పరిగణించి సంక్షేమ పథకాలను కూడా దూరం చేసిన విషయం తెలియదా? అని ప్రశ్నించారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలని నిరసనలు

మచిలీపట్నంలో నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

గుడివాడలో న్యాయవాదులకు మద్దతు తెలుపుతున్న రావి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నంలో జిల్లా కోర్టులోని న్యాయవాదులు, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం ల ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీ టాకీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అక్కడ నుంచి ర్యాలీగా జిల్లా కోర్టు సెంటర్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు వచ్చి మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రజల హక్కులు కాలరాసే విధంగా వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిలింగ్ నూతన చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాడతామన్నారు. రాష్ట్ర ప్రజల స్థిరాస్తులకు నష్టం కలిగించే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్, బండి రామకష్ణ తదితరులు మాట్లాడారు. ర్యాలీ మానవహారం కార్యక్రమానికి, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, గొర్రెపాటి గోపీచంద్, మాజీ కౌన్సిలర్, బత్తిన దాసు, జనసేన పార్టీ మచిలీపట్నం అధ్యక్షుడు, గడ్డం రాజు తదితరులు సంఘీభావం తెలియజేశారు. న్యాయవాదులు, సోడిశెట్టి బాలాజీ రావు, పి దేవేంద్ర కుమార్, బూరగడ్డఅశోక్ కుమార్, డి పోతురాజు, రావి వెంకటరావు, అజ్మతున్నీ సాబేగం, పుప్పాల ప్రసాద్, కూనపురెడ్డి శ్రీనివాస్, మట్ట వెంకట సుబ్బారావు, పరస మధుసూదన్‌రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** న్యాయవాదులు ఆరు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మద్దతు తెలియజేశారు. స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు సముదాయముల ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో సయ్యద్ అజీమ్, దుక్కిపాటి రాధాకష్ణమూర్తి, అల్లూరి హేమంత్ కుమార్, కెవి రమేష్, డి వీరయ్యలు పాల్గొని నిరసన తెలియజేశారు.

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం : జె. నివాస్

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : పేదలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు, క్షేత్రస్థాయిలో పనితీరును పరిశీలించేందుకు వికసిత్ భారత్ - సంకల్పయాత్ర నిర్వహించడం జరుగుతున్నదని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి జె. నివాస్ అన్నారు.బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ - సంకల్పయాత్ర సభలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్ఐ) డాక్టర్ జి. గీతాబాయితో కలిసి ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరమ్మ, ఎంపీడీఓ జి.జోగేశ్వరరావు, డాక్టర్ మంజూష, జైరాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము స్థానిక పాటిమీద గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని భక్తులకు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శనివారం దేవస్థానంలో ఉత్తర ద్వారమును దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నెరసు చింతయ్య, బొంబాయి శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ఉయ్యూరు, హనుమాన్‌జంక్షన్‌లలో ఆదర్శరైతులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : జాతీయ రైతు దినోత్సవాన్ని మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని ఆర్బికే వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఆత్కూరి సీతారామరాజు, రెడ్రోతు రాంబాబులను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, మండల వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ, ప్రాజెక్టు ఆఫీసర్ దివ్య జ్యోతి, సిహెచ్.ఆల్బర్ట్, చంద్రమౌళి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు సుమన్ కు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఏజీఅండ్స్ ఎస్ డిగ్రీకళాశా ల వక్షశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో రైతు సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రి న్సిపాల్ వి శ్రీరామ్, అద్యాపకులు, విద్యార్థులు ఆదర్శ రైతు కష్ణసుమనన్ను ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు సీహెచ్ బ్యూలారంజని, ఎన్ రమణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ రైతుదినోత్సవం నిర్వహించి విద్యార్థులతో కలసి ఆకునూరు, చినఓగిరాల గ్రామాలలో పర్యటించి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈసందర్భంగా పలువురు రైతులను క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ సత్కరించారు.క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాస్, ట్రెజరర్ వూర కిషోర్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** దేశానికి అన్నంపెట్టేది రైతన్నేనని అటువంటి రైతు దేశానికి వెన్నుముఖ అని మానవతా కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు పేర్కొన్నారు. మానవతా స్వచ్ఛంద సేవ హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏలూరు రోడ్లోని కార్యాలయంలో పల్లెర్లమూడి గ్రామానికి చెందిన జాతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు కంభంపాటి సత్యనారాయణ ఆదర్శ రైతుగా గుర్తించి సన్మానించారు. అధ్యక్షులు కూరేళ్ల సుభాచారి ,సెక్రటరీ కళ్ళేపల్లి నారాయణరావు ,జిల్లా కోశాధికారి వడ్డీ రాజేశ్వరరావు, గంటా సత్యనారాయణ, ఇందిరా దేవి, జెవివి సత్యనారాయణ , పివీఎస్ చలం పాల్గొన్నారు.

అణచివేతపై అంగన్వాడీల కన్నెర్ర

ప్రజాశక్తి-గన్నవరం : వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీలపై ఉక్కు పాదం మోపుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెబాటలో భాగంగా డిమాండ్ల సాధనకు ఆందోళన చేపట్టిన వారిపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. పరిష్కారం చూపకుండా ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టడం విమర్శలకు తావిస్తోంది. ఎలాగైనా కేంద్రాలు తెరిపించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. సచివాలయ సిబ్బంది సాయంతో కేంద్రాల్లోని బాలింతలు, గర్భిణులు, చిన్నారు లకు పౌష్టికాహారం అందించాలని సూచించింది. దాంతో జేసీ ఆదేశాలంటూ.. గన్నవరం నియోజకవర్గంలోని ఉంగుటూరు, బాపులపాడు, గన్నవరం, మండలాల్లో కేంద్రాలకు వేసిన తాళాలు పగలగొట్టి, ఆ చిత్రాలను ఉన్నతాధికారులకు పంపమని ఆదేశించడంతో.. సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు తదితర సంబంధిత అధికా రులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 3 మండలాల్లో 230 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 230 తెరిచారు. అంగన్వాడీ కేంద్రాలపై ఉక్కు పాదం మోపేందుకు సచివాలయ సిబ్బందికి అప్పగించినా.. కేంద్రాల నిర్వహణ నామమాత్రంగా సాగుతోంది.

తగిన మూల్యం చెల్లిస్తారు

నాగలక్ష్మి, కార్యకర్త,

తమకు ఇస్తామని చెప్పిన న్యాయమైన కోర్కెలు జూలూం ప్రదర్శి స్తారా. పైగా మా కేంద్రాల తాళాలు పగల కొట్టినందుకు తగిన మూల్యం చెల్లి స్తారు. భవిష్యత్తు ఏంటో చూసుకోండి.

మేము అడిగేది గొంతెమ్మ కోరికలు కాదు

హిమ కుమారి, కార్యకర్త,

మేము అడిగేది గొంతెమ్మ కోర్కెలు కాదు. పైగా మమ్మల్ని కించ పరచడానికి అంగ న్వాడీ కేంద్రాల తాళా లు పగల కొట్టిం చారు. దానిలో సామాగ్రి పుస్తకాలు పోతే ఎవరికి చెప్పుకోవాలి.

తప్పుడు ప్రచారం మానుకోవాలి

శాంత,కార్యకర్త.

అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలి. ప్రభుత్వమే ఒక కుటుం బం బతకాలంటే కనీసం 30 వేల రూపాయలు ఉండాలని చెబుతుందని, మరి 10 వేలతో తమ కుటుంబం ఎలా బతుకుతుందో చెప్పాలి.

వేతనం పెంచమనడం తప్పా

ఉష, ఆయా,

వేతనం పెంచమనడం తప్పు. పక్క రాష్ట్రాల్లో ఎంత వేతనం ఇస్తున్నారు. ఇక్కడ ఎంత ఇస్తున్నారు అనేది ప్రభుత్వానికి తెలుసు. అయినా కావాలని మమ్మల్ని వీధులపాలు చేశారు. సమ్మె బాట చేపట్టినా స్పందించడం లేదు.

'పది' మూల్యాంకన బకాయిల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయులన్న, ఉపాధ్యాయుల సమస్యలన్న ప్రభుత్వం చూసి చూడనట్లు, పట్టి పట్టనట్లు వ్యవహరిస్తోందని ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాల నుండి విమర్శలు వినబడతాయి. వారు ప్రభుత్వం దష్టికి ఏ సమస్య తీసుకెళ్లినా పరిష్కరించగా పొగ ఆ సమస్యను ఇంకా జటిలం చేస్తుందన్న విమర్శలు లేకపోలేదు. ఈ నేపథ్యంలోనే పదవ తరగతి జవాబు పత్రాలు దిద్దిన ఉపాధ్యాయులకు నేటికీ ఆ బకాయిలు చెల్లించలేదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ పాటశాలలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగింది.ఈ ప్రక్రియలో సుమారు 12 వందల నుండి 15 వందల మంది ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మూల్యాంకనంలో పాల్గొన్న వారికి డీఏ, పేపర్ల మూల్యాంకనం కోసం రోజుకు సగటున రూ.300 నుంచి రూ.400 వరకు రోజు చెల్లిస్తారు. ఇలా ఒక్కో ఉపాధ్యాయునికి మూల్యాంకనం పూర్తయ్యేలోగా రూ.2,500 నుంచి రూ.4వేల వరకు చెల్లిస్తారు. కష్ణా జిల్లాలో ఈ మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్న టి ఏ,డి ఏ ,మరియు జవాబు పత్రాలు దిద్దినందుకు మొత్తం కలిపి సుమారుగా రూ 25 లక్షలు చెల్లించాల్సి ఉంది. వాస్తవంగా ఈ మొత్తాలను మూ ల్యాంకనం పూర్తి అయిన నెల లోగా చెల్లిస్తారు. అయితే ఈ ఏడాది బకాయిలు మా త్రం ఇంత వరకు చెల్లించలేదు. జిల్లాలో మూల్యాంకన బకాయిల చెల్లింపు విష యంలో ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని సం ఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై సంబంధిత అధికారులను ప్రజాశక్తి వివరణ కోరగా మూల్యాంకన బకాయిలు చెల్లించని మాట వాస్తవమేనని, ఇందుకు సంబంధించి బిల్లులు సబ్ మిట్ చేయడం జరిగింది. ప్రభుత్వం బడ్జెట్ కూడా విడుదల చేసిందని, త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు.

మారథాన్‌లో పాల్గొన్న జెసి, తదితరులు

'ఆడుదాం ఆంధ్ర'కు మద్దతుగా మారథాన్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కృష్ణాజిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహికులైన యువతీ యువకులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం చేపట్టిందని కష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై శనివారం కష్ణా జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం కోనేరు సెంటర్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మారథాన్ పరుగును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ' ఆడుదాం ఆంధ్ర ' కార్యక్రమంలో క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కోకో, కబడ్డి వంటి క్రీడలతో పాటు ఇతర సాంప్రదాయ గ్రామీణ క్రీడలను కూడా మిళితం చేసి పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో15 సంవత్సరాలు నిండిన యువతను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సి ఈ ఓ జ్యోతిబసు, కమీషనర్ చంద్రయ్య , జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకురాలు ఝాన్సీ లక్ష్మి, పలుపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా భాగస్వాములు కావాలని చల్లపల్లి ఎంపీడీఓ చేకు చిన్నరాట్నాలు అన్నారు. శనివారం చల్లపల్లిలో ఆడుదాం ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయ హైస్కూల్ విద్యార్థులు ముందుకు సాగుతూ నినాదాలు చేశారు.ఎంఈఓ-1 జీ.ఎన్.బీ గోపాల్, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, ఈఓ పేర్ని మాధవేంద్రరావు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎలక్షన్ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్, ప్రత్యేక అధికారి ధర్మేంద్ర శర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బి.ముత్యాల నాయుడు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ శనివారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ సహాయ కార్యనిర్వాహనాధికారి ఎన్. రమేష్ శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్, నగర పశ్చిమ ఏసీపీ డా.హనుమంతరావు పాల్గొన్నారు.

జగన్మోహనరావుకు విజనరీ ఆర్టిస్ట్ అవార్డు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ భవానీపురం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీతశిల్పి బొండా జగన్మోహనరావుకు హైట్స్ ఆఫ్ సక్సెస్ మ్యాగజైన్‌వారి విజనరీ ఆర్టిస్ట్ ఆఫ్ ఇయర్- 2023 అవార్డు లభించింది. పోస్టుద్వారా ఈ అవార్డును బొండా అందుకున్నారు. ఇప్పటికే బొండా అనేక ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోవడం గమనార్హం. గిరిజనుల జీవితాలను క్షుణ్ణంగా పరిశీలించిన బొండా వారి జీవిత విధానాలపై వందలాది చిత్రాలను లిఖించారు. వారి కడగండ్లను తన చిత్రాల ద్వారా నాగరిక సమాజం దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభ్యున్నతి కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. విజనరీ అవార్డును అందుకున్న సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతూ తనకు వచ్చే ప్రతి అవార్డూ తనపై మరింత బాధ్యతను పెంచుతోందని అన్నారు. సమాజంలోని అన్నివర్గాలు సుఖశాంతులతో వుండాలనే ఆకాంక్షతోనే తాను సామాజిక సమస్యలపై అనేక చిత్రాలను గీస్తున్నానని చెప్పారు. గిరిజన గీతశిల్పిగా పేరుగాంచిన బొండాకు ఇప్పటికే 150కి పైగా అవార్డులు లభించడం విశేషం

దేవాలయాలు కిటకిట

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని పలు వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాత్రికులుక ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. చిట్టినగర్, బ్రాహ్మణ వీధి, విద్యాధరపురంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాత్రికులు స్వామివార్లను దర్శించుకునేందుకు బారులు తీరారు. చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. యాత్రికులకు ఆలయ అధ్యక్షులు అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ పర్యవేక్షణలో, కమిటీ సభ్యులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), గూడేల రామకష్ణ ప్రసాదాల పంపిణీ వంటి సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జర్నలిస్టు హుస్సేన్‌కు పరామర్శ

ప్రజాశక్తి - వీరులపాడు : నందిగామకు చెందిన రాష్ట్ర జర్నలిస్ట్ నాయకుడు మీరా హుస్సేన్ ఇటీవల ప్రమాదానికి గురై నందిగామలో కెఎన్‌ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను శనివారం జర్నలిస్ట్ గ్రామీణ విలేకరుల సంఘం కన్వీనర్ లాల్ అహ్మద్ గౌస్ పరామర్శించారు.

అన్ని పంటల రైతులనూ ఆదుకోవాలి : సిపిఎం

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - వత్సవాయి : ఇటీవల కురిసిన తుఫాను ప్రభావంతో మిర్చి, పత్తి, వరి, మొక్కజొన్న, మామిడి పంటలు నష్టపోయిన రైతులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం కంచర్ల కొండయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయాయని అధికారులు మాత్రం వరి పంటకు మాత్రమే నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రాప్ నమోదు కాని కౌలు రైతులకు కూడా పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 85శాతం రైతులు పంటలకు పెట్టుబడుల పెట్టి నష్టపోయారన్నారు. మిర్చి పంటకు ఎకరానికి లక్షన్నరకు పైగా పెట్టారని, చెట్లు పడిపోయి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మిరపకాయలు పూత, పిందె, పూర్తిగా రాలిపోయిందని, మామిడి పూత పూర్తిగా రాలిపోవడంతో మరల పూత వస్తుందో లేదో తెలియని పరిస్థితిలో రైతులున్నారని తెలిపారు. మామిడి రైతులకు కూడా నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు, మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల దీక్షలు

నందిగామలో దీక్షలో కూర్చున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నందిగామ ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉద్యోగులు రిలేనిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రిలేనిరాహార దీక్షలకు సిఐటియు నాయకులు కటారపు గోపాల్, కర్రి వెంకటేశ్వరరావు, నారాయణ, గోపి నాయక్ సంఘీభావం తెలిపారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఎపి జెఎసి అమరావతి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికకు ఎన్టీఆర్ జిల్లా మండలాల నుండి గ్రామ రెవిన్యూ సహాయకులు పేద ఎత్తున తరలివచ్చారు. ఎన్నిక అనంతరం జరిగిన అభినందన సభలో ఎపిఆర్ఎస్ఎ, ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేమూరి సాయి మహేష్ బాబు, ఎపి జెఎసి ఎపి అమరావతి, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి పోలుకొండ రాంబాబు, సంయుక్త కార్యదర్శి చిలపరపు మధుబాబు, కోశాధికారి చెన్నుపల్లి సత్యనారాయణ (గుంటూరు జిల్లా) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. **విజయవాడ :** సమగ్ర శిక్షా, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. ధర్నా చౌక్‌లో జరుగుతున్న ఈ సమ్మెకు పలు సంఘాల నేతలు మద్దతునిచ్చి పాల్గొన్నారు. సిఐటియు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఇతర సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. సమగ్ర శిక్ష, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. సమ్మెనుద్దేశించి సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు,ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహారావు మాట్లాడారు.

నూతన కమిటీ:

ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా తానేటి విజయ సుగుణ కుమారి, లాహోరి జ్వాలా నరసింహారావు, కోశాధికారిగా ఎన్.శివ నాయక్ కమిటీ సభ్యులుగా సుజాత, గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా అభియాన్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

బంగారు హారం విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయానికి కుల్ కురే, కర్ణాటకకి చెందిన దాత మంజునాథ్, కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 70 గ్రాముల బరువు గల బంగారు లక్ష్మి హారంను శనివారం ఆలయ దేవస్థానానికి విరాళంగా అందజేశారు.

నిత్యాన్నదానానికి రూ. 5 లక్షలు విరాళం

దుర్గమ్మ ఆలయంలో ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకానికి మెస్సర్స్ దీపక్ నెక్స్ట్ జెన్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్, విజయవాడకు చెందిన ఆడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం మరియు కుటుంబ సభ్యులు రూ.5 లక్షలను శనివారం దేవస్థానానికి చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం: ప్రభుత్వం అందించే ప్రతి సాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని స్థానిక జిల్లా పరిషత్ సభ్యుడు కోట సామ్యూల్ తెలిపారు. శనివారం ప్రభుత్వం విద్యార్థి అవసరాలకు మంజూరు చేసిన ట్యాబ్‌లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేశారు. సాంకేతిక విద్యలో పట్టు సాధనకై వీటిని అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, హెచ్‌ఎం బి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విస్సన్నపేట : మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కూడా ప్రైవేటు, కార్పొరేటర్ స్కూళ్ల విద్యార్థులతో పోటీపడి విద్యను అభ్యసించాలని సూచించారు. జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక ప్రారంభించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందని. రూ.వెయ్యి విలువ ఉండే ఈ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు నెక్కలకు కుటుంబరావు వైయస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాస్ రావు వైస్ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి విద్యార్థి నెమ్మది కలిగి విద్యతో పాటు ఆధ్యాత్మిక అవగాహన ఎంతైనా అవసరమని ప్రముఖ దైవజనులు థామస్ తెలిపారు. ఊటుకూరులో ఉన్న జీవీ అకాడమీలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన థామస్ మాట్లాడుతూ, నేడు రక్షకుడు మన కొరకు పుట్టియున్నాడని, ఆయనే యేసుక్రీస్తు అని వివరించారు. ఈ లోకంలో ప్రతి మనిషి క్రీస్తును పోలిన జీవితాన్ని గడిపితే శాంతి, సమాధానం దొరుకుతుందని తోటమూల ఆర్‌సిఎం చర్చి ఫాదర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక తోటమాలలో గల జీవి అకాడమీలో శనివారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తోటమూలలో ఉన్న శ్రీ గాయత్రి విద్యాసంస్థ ప్రాంగణంలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. మొదటగా క్రిస్మస్ తాతతో కేక్ కట్ చేయించి పంపిణీ చేశారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని చిట్టినగర్‌లో గల కష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ శేఖర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చలసాని చక్రపాణి , సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పశ్చిమ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో క్రిస్టమస్, సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అంతరం వంద మంది పాస్టర్లకు చిరుకానుకగా నూతన వస్త్రాలను జనసేన నగర అధ్యక్షులు, పశ్చిమ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా అందజేశారు. జనసేన తరపున అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున విజయవాడ నగర ప్రజలందరికీ కూడా సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. **కంచికచర్ల :** స్థానిక శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వివిధ వేషధారణలు వేశారు. ఏసుక్రీస్తు, మరియమ్మ తదితర వేషధారణలతో అలరించారు. **నందిగామ :** పాస్టర్ రేగండ్ల సోయాన్ రాజా సిస్టర్ రేగండ్ల ప్రియాంక రాజా సర్వజనులకు ప్రార్థన మందిరం నందిగామ ఆధ్వర్యంలో శనివారం గాంధీ సెంటర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ తాత ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. క్రీస్తు బోధనలు ప్రజలకు అవసరం ఉందని దైవజనుడు పాస్టర్ సోయాన్ రాజా తెలిపారు. పట్టణ పురవీధులలో ప్రత్యేక జీపు జాతా నిర్వహించారు. రైతుపేట శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ మాట్లాడుతూ క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికి శాంతి మార్గమన్నారు. పశువుల పాకలో యేసు జననం అనే నాటికను విద్యార్థులు ప్రదర్శించి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని నందిగామలో చర్చిలు ముస్తాబయ్యాయి. రోమన్ కాథలిక్ చర్చి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఈ చర్చికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి ప్రార్థన చేస్తుంటారు. రాఘవాపురం సిఎస్ఐ డీనరీ చర్చి కి 180 సంవత్సరాల చరిత్ర ఉంది. ఇంగ్లాండ్ దొరలు ఈ చర్చిని గానుగ మట్టితో నిర్మించారు. **ఇబ్రహీంపట్నం :** ఎన్టీటీపీఎస్ విద్యుత్ కేంద్రంలోని నాలుగో దశ పరిపాలన భవనంలో సెమీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంతర్జాతీయ సువార్తికులు బిషప్ రెవరెండ్ డా.యల్లమెల్లి రాజేంద్ర కుమార్ క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను గూర్చి వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ పి.నవీన్ గౌతమ్ ప్రత్యేకంగా తయారు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. **వత్సవాయి :** వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామంలో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో తాతయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం కేక్‌కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **భవానీపురం :** బుద్ధి మాంద్యం కలిగిన వారికోసం స్థాపించిన భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు. మానసికంగా బలహీనంగా ఉన్న వారికోసం భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యాధరపురం 39 డివిజన్ ఆర్‌కె పబ్లిక్ స్కూల్ సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సెంటర్ స్థాపించిన కొద్దిరోజుల్లోనే మంచి ఫలితాలు సాదిస్తు న్నామని భవిత్ స్పెషల్ నీడ్ డెవలప్మెంట్ చైల్డ్ సెంటర్ ప్రిన్సిపాల్ జే. సునీత తెలిపారు. సెంటర్ సేవలు వినియోగించుకునేందుకు వివరాలకు 9985951397 సంప్రదించవచ్చని తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో సెంటర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరు ఆగదు

- 12వ రోజుకు అంగన్వాడీల దీక్షలు
- వినూత్న రీతిలో నిరసనలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె శనివారానికి 12 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మచిలీపట్నం సెక్టార్ కార్యదర్శి పి.రెజినా రాణి మట్లాడారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడి కార్యకర్తలు హరికథ చెబుతూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండి యునస్, ఏ.ఏడు కొండలు, రమేష్ ,బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు తుంగల హరిబాబు కె. రఘురాం తదితర న్యాయవాదులు సంఘీబావం తెలిపిన ఈ సమ్మెలో సెక్టార్ అధ్యక్ష రాలు నాంచారమ్మ, లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నరు .ప్రజాశక్తి-గన్నవరం : వేతనాలు పెంచ కుంటే ఆకులు, గడ్డి తిని పథకాల్సిన పరిస్థితి వస్తుందంటూ అంగన్వాడీలు శనివారం గన్నవరంలో ఆకులు, గడ్డి తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. 400 మంది కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, రామరాజు, బేతా శ్రీనివాసరావు, అంగన్వాడి సంఘం నాయకులు కనకదుర్గ, సాంబ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, గ్రాడ్యుటీ,రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్వి నరసింహారావు అన్నారు. కంకిపాడులో రిలే దీక్షలు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ కార్మిక వర్గానికి అతి తక్కువ వేతనాలు చెల్లించి వారితో వెట్టి చాకిరి చేపిస్తున్నారని ఆరోపించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్ , అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు వై.నళినికుమారి యూనియన్ నాయకుల లక్ష్మీ ప్రసన్న, కనకరత్నం, రమాదేవి, విజయలక్ష్మి, కాలేశ్వరి,హస్పాభి,తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలో అంగన్వాడీలు ప్రదర్శనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినతిపత్రం అందించారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రాణి పార్వతి, సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘ నాయకులు గొరిశెట్టి నాగేశ్వరావు, లంకదాసుల అజయ్ ఘోష్, వెంకటనా రాయణ ,బంటుమిల్లి కృత్తివెన్ను, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలోని అంగన్వాడి కేంద్ర సిబ్బంది నిరవధిక నిరాహార దీక్షలు, నిరవధిక సమ్మె శనివారం కొనసాగించారు.. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, సిపిఎం పార్టీ అనుబంధ సిబిటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా సంఫీుభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండి ఆదిశేషు, పార్టీ నాయకులు దోనే సహదేవుడు, సిఐటియు అవనిగడ్డ మండల కార్యదర్శి అర్జున్ రావు, సిఐటియు నాయకులు యా సం శ్రీనివాసరావు పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు సంఫీుభావం తెలుపగా దీక్షలను సిఐటియు మండల కార్యదర్శి అర్జున్ రావు ప్రారంభించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు గాదె సుశీల, ఏ నాగమణి, ఎం కాశీ, హంస ,ఎం సువర్ణ పాల్గొన్నారు. పామర్రు : పామర్రులో అంగన్వాడీలు పామర్రు ఎన్టిఆర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. జనసేన నాయకురాలు పవిత్ర మాట్లాడుతుండగా ఓ అంగన్వాడీ సొమ్మసిల్లి పడిపోగా ఆసుపత్రికి తరలించారు. సిఐటియు నాయకులు గంగాధర్,కె.నాగభూషణం, ముళ్లపూడి విల్సన్, డి.రఘునాధరావు, మన్నే శ్రీనివాస్ తదితరులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు కె.ఉమా రాణి, స్వర్ణలత, వాణి,జ్యోతి, రత్నశ్రీలు పాల్గొన్నారు.

గన్నవరంలో...

బంటుమిల్లిలో..

కంకిపాడులో...

మొవ్వలో...

అవనిగడ్డలో...

పంట నష్టం వివరాల ప్రదర్శన

ప్రజాశక్తి-మోపిదేవి : ఇటీవల మిచాంగ్ తుఫాను దాటికి మోపి దేవి మండలంలో ఉద్యా నవన పంటలకు సంబ ంధించి 156 ఎకరాల్లో పంట నష్టం వాటిలినట్లు నియో జకవర్గ ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 165 మంది రైతులు ప్రభుత్వం నుంచి ఇన్పుట్ సబ్సిడీ పొందడానికి అర్హులని వివరించారు. ఈ నివేదికను ఉద్యానవన శాఖ అధికారులకి పంపించినట్లు తెలియజేశారు. హెక్టారు విస్తీర్ణంలో అరటి పంటకు 25,000 వేలు, బొప్పాయి కూరగాయల పంటలు పూల తోటలకు 17,000 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం లభిస్తుందన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గన్నవరం కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు గన్నవరం నియో జకవర్గ క్రీడా సమన్వయ కర్త ధని యాల నాగరాజు శనివారం ఓ ప్రకట నలో తెలిపారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న డి. సుభాష్ కిరణ్,7వ తరగతి చదువుతున్న డి వెంకట్ లు జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నాగరాజు తెలిపారు. ఈ నెల 24,25తేదీలలో తెనాలిలో జరిగే జూనియర్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి సుభాష్ వెంకట్ లు ప్రాతినిధ్యం వహిస్తారని నాగరాజు తెలిపారు. నైపుణ్యం చూపిన క్రీడాకారులను వీరిని ప్రోత్సహించిన నాగరాజు, ఆంజనేయులు లను గన్నవరం యం. పి. పి అనగాని రవి హాస్టల్ వార్డెన్ ప్రకాష్ అభినందించారు.

లోకేష్, ప్రశాంత్‌కిషోర్‌లకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ప్రశాంత్ కిషోర్ వచ్చారు. గత ఎన్నికల్లో వైసిపి గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన ప్రశాంత్ కిషోర్ ఒక్కసారి గన్నవరం విమానాశ్రయం లో టి.డి.పి పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వెంట కనిపించటం గమనార్హం. ఒకే వాహనంలో ఎక్కి విజయవాడ బయలుదేరిన నారా లోకేష్,ప్రశాంత్ కిషోర్. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ బయలుదేరి వెళ్లారు.

వెండి బిందెలు బహూకరణ

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్:: హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం స్వామివారికి కీర్తి శేషులు జాస్తి రామలింగేశ్వర రావు ముని మనవరాలు అభిరామకృష్ణ స్వామి వారికి భక్తితో సుమారు 1.973.500 మిల్లీ గ్రాములు విలువగల రెండు వెండి బిందెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనక దుర్గాప్రసాద్ , ఈవో కూచిపూడి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మారేపల్లి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పివికి నివాళి

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : గొప్ప రాజనీతిజ్ఞుడు స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జీవిత ఆశయాన్ని, స్ఫూర్తిని నేటి రాజకీయ నాయకులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావుఅన్నారు.శనివారం స్వర్గీయ పీవీ నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా, విగ్రహ కమిటీ కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని మెయిన్ రోడ్డు, ప్రధాన పార్క్ వద్ద గల ఆయన కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు, జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అబ్దుల్ మతీన్, కొడమంచిలి చంద్రశేఖర్, కోక ఫణి భూషణ్, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి ,ప్రముఖ వైద్యులు డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య, వివిధపార్టీ ల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

తోట్లవల్లూరులో సాయం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి కల్కరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పడం వల్లే సమ్మె చేపట్టాల్సి వచ్చిందని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్షులు పి.పోతురాజు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె శనివారానికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ తమకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ. జగన్నాధరావు , మచిలీపట్నం ,బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు తుంగల హరిబాబు కె. రఘురాం తదితర న్యాయవాదులు,మరియు ఏపి. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు శ్యాంప్రసాద్ సంఘీ భావం తెలిపారు. ఈ సమ్మెలో సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.శివ నాగరాజు, సంఘ కోశాధికారి ఎం.ప్రశాంతి, మరియు నాగార్జున తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా స్కూల్ టీచర్ల నుంచి విరాళాలు సేకరించి నిత్యవసరాలు అందించినట్లు యుటిఎఫ్ మండల కార్యదర్శి ఎం.విజయశ్రీ తెలిపారు. 11 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు 60 వేల రూపాయలు విలువ చేసే సరుకులు అందించామన్నారు. ఈకార్యక్రమలో రాష్ట యుటిఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌కుమార్, ఎండిఒ స్వర్ణలత, యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కులపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలి : జెసి

ప్రజాశక్తి కల్కరేట్ (కృష్ణా) : వినియోగదారులు తమ హక్కుల గురించి, వాటి పరిరక్షణ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 24 తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని, శనివారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో ప్రత్యేక కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు మేలుకోవాలని, వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలంటూ పిలుపునిచ్చారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. వినియోగదారుల హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రవాణా శాఖ అధికారి సాధిక్, వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సొసైటీ ద్వారా బ్రాహ్మణులకు మెరుగైన సేవలు

కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ అమ్మా ప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సభ్యుల నుండి డిపాజిట్ల సేకరణలో తొలిసారిగా రూ.30 కోట్ల మైలురాయిని అధిగమించినట్లు సొసైటీ చైర్మన్ అమ్మా ప్రసాద్ వెల్లడించారు.

నగరంలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక అవసరాలకు సహకారం అందించడంలో, అతి తక్కువ వడ్డీకి రుణాలు అందచేయటంలో తమ సొసైటీ ముందంజలో ఉందన్నారు. ఇప్పటికి 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రంలో అతి పెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా గుర్తింపు సాధించిందని చెప్పారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు సుమారుగా రూ.95 కోట్ల నికర రుణాలను బ్రాహ్మణులకు మంజూరు చేసినట్లు చెప్పారు. దీనిలో మహిళాసాధికారత కోసం "అరుంధతి" గ్రూపు రుణ పథకం ద్వారా ఇప్పటికి ఈ ఏడాదిలో 893 బ్రాహ్మణ మహిళా గ్రూపులకి (2679 మందికి) రూ.7.79 కోట్ల రుణాలు, పురుషుల స్వయం ఉపాధికి 'వశిష్ట' గ్రూపు రుణ పథకం ద్వారా 389 గ్రూపులకు (1167 మందికి) రూ.3.52 కోట్ల మేర రుణాలు అందించినట్లు తెలిపారు. సొసైటీ అభివద్ధిలో తోడ్పాటు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ పేరి కామేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సూచనల మేరకు అమలాపురంలో సొసైటీ నూతన శాఖను ఏర్పాటు చేసి ఆ ప్రాంత బ్రాహ్మణుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. సొసైటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన సిఎంకు కతజ్ఞతలు తెలిపారు.

మాణిక్యం ఠాగూర్ నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - విజయవాడ : ఏపీసీసీ ఇన్చార్జిగా మాణిక్యం ఠాగూర్‌ను నియమించడంపై ఏపీసీసీ నాయకులు, బీసీ సెల్ సీనియర్ నేత కొలనుకొండ శివాజీ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణాకు ఇన్చార్జిగా ఉన్న ఠాగూర్ అక్కడ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని, అదే స్ఫూర్తితో ఏపీలోనూ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తారని శివాజీ పేర్కొన్నారు. మాణిక్యం ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగానికి అధ్యక్షుడిగా వ్యవహరించారని తెలిపారు. ఆయన రాకతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'వ్యూహం'ను ఎవరూ ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి)

రామ్‌గోపాల్ వర్మ శివ నుండి కంపెనీ వరకు అనేక సినిమాలు తీశారన్నారు. ఆర్జీవీ అంటే ఒక సంచనలం అన్నారు. "వ్యూహం" టైటిల్ ప్రకటించగానే సైకిల్ పార్టీ వీకైపోయిందన్నారు. చంద్రబాబు కుట్రలు కుతంత్రాలకూ...జగన్‌మోహన్‌రెడ్డికీ మధ్య జరిగిన సంఘర్షణే 'వ్యూహం' చిత్రమన్నారు. మరో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ టాలెంటెడ్ డైరెక్టర్ ఆర్జీవీ నిర్మించిన వ్యూహం చిత్రాన్ని ఈనెల 29న థియేటర్లలో చూడబోతున్నామన్నారు. నిజజీవితంలో ఉన్న అసలు పేర్లతో సినిమా తీసిన దమ్మున్న వ్యక్తి ఆర్జీవి అన్నారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటికీ సిఎంగానే ఉంటారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నిజజీవితం ఆధారంగా సినిమా తెరకెక్కించే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. సినిమాను ఆపాలని పలువురు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. కోర్టులకు వెళ్లి కేసులు కూడా వేశారన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా సినిమాను ఈనెల 29న ఖచ్చితంగా విడుదల చేస్తామన్నారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ సినిమాలో కథ కంటే క్యారెక్టర్ల పొలిటికల్ సైకాలజీని ఆవిష్కరించానన్నారు. తనకు పొలిటికల్‌సైకాలజీ తెలుసని అనుకుంటున్నానన్నారు. 'వ్యూహం' చిత్రాన్ని ఆపడానికి లోకేష్ ప్రయత్నిస్తున్నారని, వారిని తాను కించపరిచారనడంకంటే పెద్ద జోక్ మరొకటి లేదన్నారు. తనను జగన్ కోవర్టు అంటున్నారని, జగన్‌కు ఫేవర్‌గానే సినిమా ఉంటుందని తానే చెబుతున్నానని అన్నారు. ఇంకా కోవర్టు ఏమిటని ప్రశ్నించారు తప్పకుండా ఈసినిమా 29న విడుదలవుతుందని, ప్రతి ఒక్కరూ తప్పక చూడాలని అన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్; విద్యార్థునుల నృత్య ప్రదర్శన

ఘనంగా డిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా తొలుత విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువుకోసం తల్లిదండ్రులు ఒత్తిడి చేయవద్దన్నారు. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు. తల్లిదండ్రులు ఈవిషయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం గడిపి వారి ఇష్టాఃఇష్టాలను తెలుసుకుని వాటికి అనుగుణంగా నడచుకోవాలన్నారు. డిల్లీ పబ్లిక్‌స్కూల్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అనుసరిస్తూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక అంశాలతో పాటు అన్ని రంగాలపై శిక్షణ ఇచ్చి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతోందన్నారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ రీజనల్ ఆఫీసర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిధిని దాటి ఆలోచించి ఒత్తిడికి లోనవకుండా ఎప్పటికపుడు వినూత్నంగా ఆలోచించాలన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పాటుచేసకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్.భువనేశ్వరన్, ప్రొ వైస్ చైర్మన్ పరిమి సురేంద్రబాబు, డైరెక్టర్ పి.సునంద, డైరెక్టర్లు పరిమి పవన్ చంద్, కడియాల ప్రవీణ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

85 శాతం పోలింగే లక్ష్యం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ఎన్నికల్లో ఎన్‌టీఆర్ జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలతో పోల్చితే విజయవాడ అర్బన్ నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదైందని.. ఈ నేపథ్యంలో విజయవాడ అర్బన్‌లో పోలింగ్ శాతం పెంచేందుకు వినూత్న స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులకు వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్‌-ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం హెూటల్ నోవాటెల్‌లో ప్రారంభమైన సమీక్షా సమావేశం శనివారం కూడా కొనసాగింది. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ కుమార్ వ్యాస్, స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ (ఎక్స్‌పెండిచర్) యశ్వేంద్ర సింగ్‌తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ఎస్ఎస్ఆర్ -2024 పురోగతి, ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ డిల్లీరావు జిల్లా పురోగతిని వివరించారు. ఎస్‌-ఎస్ఆర్-2024లో భాగంగా ఈ ఏడాది అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 19 వరకు ఫారం-6కు సంబంధించి 54,328, ఫారం-7కు సంబంధించి 53,775, ఫారం-8కు సంబంధించి 70,713 మొత్తం 1,78,816 దరఖాస్తులు వచ్చాయని.. వీటిలో 97.54 శాతం దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన వాటిని ఈ నెల 26లోగా పరిష్కరిస్తామని వివరించారు. గత ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గంలో 86.70 శాతం, మైలవరంలో 89.60 శాతం, నందిగామలో 88.01 శాతం, జగ్గయ్యపేటలో 89.53 శాతం పోలింగ్ నమోదైందని.. విజయవాడ పరిధిలోని పశ్చిమ (66.17 శాతం), మధ్య (64.73 శాతం), తూర్పు (67.50 శాతం) నియోజకవర్గాల్లో కూడా 85 శాతానికి చేర్చేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది, శిక్షణ తదితరాలను కలెక్టర్ డిల్లీరావు వివరించారు. పోలింగ్ ప్రక్రియ, సంబంధిత అంశాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నందిగాం సుమలత** భర్త : రాహుల్, వయస్సు : 34సం॥, నివాసం: ఇంటి నెం.1-33రు, నందిగాం పట్టణము, నందిగాం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు,కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్.జిల్లా, నందిగామ సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా నందిగామ మండలం, నందిగాం పట్టణం తాలూకూ ఆర్.యస్. నెం. 554రు దాఖలా విస్తీర్ణము 96.80చ॥గ॥ డాక్యుమెంట్ నెం. **4372/2022** గల ఇంటికి గల **హద్దులు** : **తూర్పు** : సిమెంట్ రోడ్డు, **దక్షిణము** : ఖాళీ స్థలము, **పడమర** : నీ తాలూకూ ఆస్థి, **ఉత్తరం** : నంద్రు అశోక్‌కుమార్ గారి ఆస్థి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, 9848022542

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL DISTRICT JUDGE) AT KOTHAGUDEM
MATOP No 84 OF 2023

BETWEEN
Banoth Venkataiah ....Claim Petitioner
AND
Chettumala Manikya Rao and others
.... Respondents

NOTICE

To
Siva Koteswar Rao Gamepudi, S/o Jagan Mohan Rao, age adult, Occ. Owenr of Lorry No.AP-16/TJ-2479, R/o.H.No.11-44, Ramachandrapuram village, A-Konduru Mandal, NTR District, (Krishna District),
RESPONDENT NO.2.

Please take the notice that the above case is posted for your appearance on 28-12-2023 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided ex-parte.

By order of the court.

Date: 28-12-2023
Kothagudem

IMMADI RAVI
Advocate for Petitioner
Kothagudem

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి. నెం. 41/2016 ఇన్ ఓ.యస్.నెం. 136/2016

బిట్వీన్
వీరంకి అమర్‌బాబు ... పిటీషనర్ / డిహెచ్ఆర్
మరియు కందుల శ్రీనివాసరావు (డైడ్) అండ్ ఇతరులు .... రెస్పాండెంట్స్ / జెడిఆర్స్
టు

2వ రెస్పాండెంట్ : కందుల పుష్పకుమారి, భర్త: శ్రీనివాసరావు, హిందూ, 50 సం॥లు, ఆర్/ఓ లంకపల్లి, ఘంటసాల మండలం.

4వ రెస్పాండెంట్ : కందుల భరత్‌సాయి, తండ్రి : శ్రీనివాసరావు, హిందూ 23 సం॥లు, ఆర్/ఓ లంకపల్లి, ఘంటసాల మండలం.

5వ రెస్పాండెంట్ : కందుల శాంభవి, తండ్రి : శ్రీనివాసరావు, హిందూ, 30 సం॥లు, ఆర్/ఓ లంకపల్లి, ఘంటసాల మండలం.

పై నెంబరు కేసులో మీకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 28-12-2023వ తేదీన ఉత్తర్వులు జారీ చేసియున్నారు. పై నెంబరు కేసులో మీకు ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు 28-12-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమున విచారించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

ఇట్లు
వగ్వాల రవీంద్ర,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ : **94415 19758**

NAME CHANGE

I, Vara Lakshmi Nakka W/o Tadisetti Srinivasarao R/o D.No.41-1/14-183A, Ranadher Nagar, Krishna lanka Vijayawada NTR dt. A.P India - 520013. have changed my son name from TADISETTI ABRAHAM to TADISETTI AURNODAY CHAKRADHAR a vide affidavit dated 18-12-2023 before Notary.

CHANGE OF NAME

I **SHAIK HALEEM BAIG** (Old Name) S/o **GHOUSE MOHUDDIN BAIG** resident of D.no:7-392/1,Lakshmana Nagar Colony, AGK Nagar, Krishna District,Vuyyuru, Andhra Pradesh-521165. I have changed my name as **HALEEM BAIG** (New Name) S/o **GHOUSE MOHUDDIN BAIG**, Hereafter my name is know as **HALEEM BAIG** (New Name) S/o **GHOUSE MOHUDDIN BAIG.**

TIRUVURU NAGARA PANCHAYAT

INVITATION FOR EXPRESSION OF INTEREST (EOI) TENDERS

Roc No:441/2023/E1 **Dt:22.12.2023**

The Commissioner, Tiruvuru Nagara Panchayat Invites Quotations for the following Projects from 23.12.2023 to 06.01.2024

The Commissioner, Tiruvuru Nagar Panchayat invites an expression of Interest from interested consultancies for Preparation of DPR/Conducting Relevant Studies for Providing Infrastructure facilities preparing detailed project reports for Storm Water Drains of Tiruvuru Town.

Interested firms/Agencies may apply with the following details

1.Company Profile, 2.Similar Nature of assignments completed and on hand with Description, No and Amount during past 5 years, 3.Key Professionals available in the areas of the assignment, 4.Equipment/instruments and software available to Tiruvuru Nagar Panchayat office on or before 06.01.2024 by 4:00 PM through post/in person.

For further details, Contact Assistant Executive Engineer (1/C), Tiruvuru Nagar Panchayat during working hours or over Phone No:-9010186268.

Address: Office of the Municipal Commissioner, Tiruvuru Nagar Panchayat, Tiruvuru

SD/- COMMISSIONER,
TIRUVURU NAGAR PANCHAYAT,

రాజ్యాంగ పరిరక్షణకు మోడీని గద్దె దింపాలి : సిపిఎం

ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా) : పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూకుమ్మడిగా ఎంపీలను బహిష్కరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు అన్నారు. పార్లమెంటులో 146 మంది విపక్ష సభ్యులను మోడీ ప్రభుత్వం ఉమ్మడిగా బహిష్కరించడానికి వ్యతిరేకిస్తూ శనివారం సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ మచిలీపట్నం నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల ఎంపీల అయినా 146 మందిని సస్పెండ్ చేయటం భారత దేశ చరిత్రలో ఉందా అని ప్రశ్నించారు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధారణ ప్రజలకు ప్రశ్నించే హక్కు మాట్లాడే హక్కులు ఉంటాయని, ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంపీలకు కూడా ప్రశ్నించే హక్కు లేదన్న రీతిలో సస్పెండ్ చేయడం అప్రజాస్వామికచర్య అన్నారు. ప్రజలు ఎన్నుకున్న పార్లమెంటుకు ప్రభుత్వం జవాబు దారిగా ఉండాలని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే వ్యవస్థలన్నింటిని ధ్వంసం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదని కాబట్టి దేశాన్ని, ప్రజాస్వా మ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపు నిచ్చారు. సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ దేశ భద్రత అంశంలో విఫలమైన మోడీ, అమిత్ షాలు, తక్షణమే రాజీనామా చేయాలని,ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పార్లమెంటుపై జరిగిన దాడికి బాధ్యత వహించి నరేంద్ర మోడీ, అమిత్ షా లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత పార్లమెంటులో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్యని, సస్పెండ్ ను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శర్మ, సిహెచ్ రాజేష్, సిహెచ్ జయ రావు, ఎండి.యునస్, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ యూనియన్ నాయకులు ఏ ఏడుకొండలు, ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ నాయకులు కే రాజారావు, సిపిఐ నాయకులు ఓఎల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పలు పార్టీల నాయకులు

పెడనలో రాజీనామాలకు సిద్ధమైన ద్వితీయ శ్రేణి నాయకులు

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పెడన : రానున్న ఎన్నికలలో జోగి రమేష్ కు పెడన అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నాయకులు తీర్మానించారు. శనివారం పట్నంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో నియోజకవర్గ పరిధిలోని గూడూరు, బంటుమిల్లి, పెడన,కత్తివెన్ను మండలాల మున్సిపల్ పరిధిలోని ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో పెడన అసెంబ్లీ టికెట్ రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కుకేటాయించకపోతే త్వరలోనే పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేయలని తీర్మానించుకున్నారు. ఎంతో కాలంగా జోగి రమేష్ నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ సమావేశంలో గూడూరు ఎంపీపీ సంఘం మధుసూదన్ రావు, కత్తివెన్ను మండల అధ్యక్షుడు పట్టపు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బండారు మల్లికార్జున రావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కారు మ0చి కామేశ్వరరావు, పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి రామా చారుమతి నాయుడు తదితరులు పాల్గొన్నారు

కనకమేడల రంగారావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వైద్యుడు, ఉయ్యూరు సర్పంచ్, ఎమ్మెల్యేగా ప్రజలకు నిస్వార్ధ సేవలందించిన డాక్టర్ కన కమేడల రంగారావు చిరస్మరణీయుడని మాజీ మంత్రి వడ్డేశోభ నాద్రీశ్వరరావు ప్రస్తుతిం చారు. ఉయ్యూరుకు చెందిన కనకమేడల రంగారావ వర్ధంతి పురస్కరిం చుకుని నగర పంచాయతీ కార్యా లయ ఆవరణలో ఆయన విగ్రహానికి శనివారం నగరపంచాయతి చైర్మన్ వల్లభనేని సత్యనారాయణతో కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. కమిషనర్ వెంకటేశ్వరరావు, సీనియర్ వైద్యు లు పిన్నమనేని చంద్రమోహన్, కస్తూరి, కౌన్సిలర్లు తెనాలి పద్మ, ఆన్వర్బేగ్, వైసీపీ నాయకుడు అబుకలాం తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

కనకమేడల రంగారావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పలుచోట్ల సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ వికె ఆర్ అండ్ వి ఎన్ బి కాలేజ్ ఆడిటోరియంలోగుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సెమీ క్రిస్మస్ వేడుకలలో దైవజనులు, సేవకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, రెవరెండ్ సజ్జ బర్నబాస్, బిషప్ అప్పికట్ల జాషువా, పాస్టర్ ఈడీ కపాదానం, పాస్టర్ షాలెం విక్రాంత్ వర్ధన్, ఆర్ సి యం ఫాదర్స్, సి.ఎస్.ఐ గుడివాడ డీనరి చైర్మన్ విద్యాసాగర్, రక్షణ సైన్యం నుంచి కెప్టెన్ బెనర్జీ, పాస్టర్లు ధనరాజ్, విజయబాబు పాల్గొన్నారు.అలాగే స్థానిక బైపాస్ రోడ్ లోని విద్యా వికాస్ లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను డైరెక్టర్లు ముప్పాల సుబ్బారావు, కొమినేని సాంబశివరావులు క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** స్థానిక వివేకానంద డిగ్రీ కాలేజ్, విజయ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలోశుక్రవారం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ నాగ ప్రసాద్ పాస్టర్ సాల్మన్ రాజు, కెనడీ విచ్చేసిక్రిస్మస్ సందేశాన్ని విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి . కళాశాలల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** :ప్రపం చానికి క్రీస్తు ప్రభోదించిన సత్యమార్గంలో నడుస్తూ సాటివారిపట్ల ప్రేమ, కరుణ, దయకలిగి ఉండాలని కష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. వీరవల్లిలోని విజయ వారి ప్రాజెక్ట్ కామధేనులో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ రవిస్టాలిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బండారుగూడెంలో ఫాస్టర్ జంగం కిషోర్ ఆధ్వర్యంలో సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బర్రె లెనిన్, సంఘ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి పెదపారుపూడి** : పెదపారుపూడి మండల తాసిల్దార్ వారి కార్యాలయంలో గుడివాడ రెవిన్యూ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు చాట్లా.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ వరికూటి నాగభూషణం, ఆఫీస్ సూపర్డెంట్ వాణి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సుందర్ రావు , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రవికుమార్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని యలమర్రు భూషణగుల్ల గ్రామాలలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి , కృష్ణజిల్లా ఉపధ్యక్షులు సూరపనేని సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబు , కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం విద్యానగర్ నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సెమీ క్రిస్టమస్, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు శాంతక్లాజ్ డ్రసులు ధరించి క్రిస్టమస్ ఆట పాటలతో సందడి చేశారు అలరించారు.. రైతు దినోత్సవ పురస్కరించుకుని పలువురు రైతులను ఘనం గా సత్కారించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యలు షేక్ మస్తాన్ బాషా, శిరీష, జోనల్ కో ఆర్డినేటర్ లియోని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్లో శనివారం సెమి క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రముఖ క్రీస్తు ప్రబోధకులు తోట జాషువా, తోట ఎపప్రా, డి.సి. చైర్మన్ జేషవా పాల్గొని దైవసందేశాలు అందించారు. క్రీస్తు గొప్పదనం, సమాజానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని, క్రిస్మస్ లో దాగియున్న ప్రేమ ఇతరులకు సాయం చేయుట, ఐక్యమత్యం మొదలగు లక్షణాలు వివరించారు. సెయింట్ జాన్స్ హైస్కూల్ డైరెక్టర్ సాబు జాన్ మాట్లాడతూ క్రిస్మస్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఆచరించే గొప్ప పండుగని తెలిపారు. ఈ కారక్రమానికి స్కూల్ హెడ్ మాస్టర్ ఝాన్సీ సాబు, బంటుమిల్లి వైస్ ఎంపీపీ వడిమి చిన్నారి, బాబు పాస్టర్ సుధాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

హనుమాన్‌జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న చలసాని ఆంజనేయులు

పెదపారుపూడిలో కేక్ కట్ చేస్తున్న వర్ల కుమార్‌రాజా

ఘనంగా శిరీష జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి గ్రామ సర్పంచ్ కొలుసు శిరీష జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి ఎలిజబెత్ రాణి, రామవర ప్పాడు సర్పంచ్ వర్రి శ్రీదేవి, కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, కార్యదర్శి మల్లి మౌనిక, గొల్లనపల్లి సర్పంచ్ గణపవరపు ప్రశాంతి సమక్షంలో శిరీష కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రజా ప్రతినిధులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెంపల్లికి చెందిన జొన్నలగడ్డ దుర్గారావు, కొలుసు కిరణ్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు హాజరై శిరీష కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ శిరీష

దిబ్బలను పరిశీలిస్తున్న వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి

పూర్తిగా చెత్త తొలగించకపోవడంపై ఆగ్రహం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం- ఆగిరిపల్లిరోడ్ లో చెత్త కుప్పలను పూర్తిగా తరలించని కాంట్రాక్టర్ తీరుపై పంచాయతీ వార్డు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన కాంట్రాక్టర్ చెత్త తొలగింపుకు ఎనిమిది లక్షల కు టెండర్ వేశాడు. చెత్తను లారీలతో గొల్లనపల్లి తరలించారు. అయితే రోడ్డుకు ఇరువైపులా పైపై చెత్తను మాత్రం తొలగించి మట్టి దెబ్బలను చెత్తకుప్పలను సర్దుబాటు చేసి వదిలేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ వార్డు సభ్యులు విజయలక్ష్మి, లుక్కా ప్రసాద్, షఉకూరు, జయ గీత, చంద్రిక, రహం తునీస్సా తదితరులు పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. దరిమెల శనివారం వార్డు సభ్యులు అధికారులు కలసి చెత్త తొలగించిన చోటకు వెళ్లి పూర్తిగా పరిశీలన చేశారు. చెత్త కుప్పలు మట్టి దిబ్బలు పూర్తిగా తీయకుండా రోడ్డు పక్కన రోడ్డుకు ఇరువైపులా సర్దుబాటు చేయడంతో పాటు పంట కాలవలు మొత్తం చెత్తతో నిండి ఉండడాన్ని కార్యదర్శికి చూపారు. సక్రమంగా చెయ్యని ఈ పనికి ఎనిమిది లక్షల రూపాయలు ఏ విధంగా చెల్లిస్తారని మండిపడ్డారు.మొత్తం మట్టి దెబ్బలను చెత్త కుప్పలను తొలగించే పనులు చేయించాలని అధికారికి సూచించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ ను పిలిపించి మొత్తం మట్టి దెబ్బలు చెత్తకుప్పలను పూర్తిగా తొలగించేలా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. మళ్లీ ఇలాంటి చర్యలు జరిగితే కలెక్టర్ వద్దకు పోతామని వార్డు మెంబర్ విజయలక్ష్మి, లుక్కా ప్రసాద్ హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచి నిడమర్తి సౌజన్య అధ్యక్షతన సమావేశం జరిగింది. చెత్త కుప్పల తొలగింపులో జరిగిన పొరపాట్లను సభ్యులు సమావేశం దష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 'భరతముని' జయంతి

ప్రజాశక్తి -మొవ్వ : శ్రీ అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి (రి) ఆధ్వర్యంలో భరతముని జయంతోత్సవస్త్ర సందర్భంగా శనివారం కూచిపూడి లో ప్రదర్శించిన నాట్యాంశాల మువ్వల సవ్వడితో అగ్రహారం పులకరించింది. శ్రీ అఖిలభారత కూచిపూడి నాట్యకళామండలి(రి) నాట్యాచార్య బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ గ్రహీత పసుమర్తి మత్యుంజయ, పసుమర్తి హరినాధ శాస్త్రిలు స్థాపించిన తర్వాత తొలిసారిగా దేవులపల్లి కుటుంబ సభ్యులు(యు ఎస్ ఏ) సహకారంతో ఏర్పాటుచేసిన ఈ ఉత్సవాలు స్థానిక శ్రీ సిద్ధేంద్ర యోగికళావేదికపై నిర్వహించారు. ఈ ప్రదర్శనలలో కూచిపూడి, చెన్నై, కేరళ, భువనేశ్వర్, అమెరికాలకు చెందిన కళాకారులు పాల్గొని వివిధ అంశాలు ప్రదర్శించి ఆహుతులను మైమరిపింప చేశారు.ఆంధ్రప్రదేశ్.సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి దుర్భా శ్రీనివాస్, కేంద్రసంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళారత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, రాజమహేంద్రవరం ప్రభుత్వ సంగీతం నత్య కళాశాల అధ్యాపకులు నత్యశిరోమణి తదితరులు పాల్గొన్నారు.

బాలల్లో సృజనకు వేదిక

పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతోపాటు చెడు సంస్కృతి చిన్నారుల ఆలోచనలను పక్కదారిపట్టిస్తున్నాయి. వారి మెదళ్లను తొలచివేస్తున్నాయి. ప్రపంచీకరణ ప్రభావంతో విద్యార్థులను కేవలం చదువుల పురుగులుగా చేసే విధానాలను పాలకులు అనుసరిస్తున్నారు. విద్య యాంత్రీకరణతో ఎక్కడ తమకు మార్కులు, ర్యాంకులు తగ్గుతాయో, ఎక్కడ వెనుకబడిపోతామో అన్న ఆందోళనతో విద్యార్థులు నిత్యం వత్తిడిని ఎదుర్కొంటున్నారు. దీంతో వారిలో సహజంగా దాగి ఉన్న సృజనాత్మకత, వివిధ అంశాలపై వారి ప్రతిభాపాటవాలు వెలుగులోకి రావడంలేదు. ఇటువంటి పరిస్థితి నుండి విద్యార్థులు బయటపడి పండుగ వాతావరణంలో గడుపుతూ తమ ప్రతిభను, సృజనాత్మకతను చాటేందుకు వేదికగా ఆవిర్భవించింది "అమరావతి బాలోత్సవం". ఆరేళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన అమరావతి బాలోత్సవం అనేక ప్రాంతాలకు వేగంగా విస్తరిస్తోంది. దీనిని స్ఫూర్తిగా తీసుకుని ఎన్‌టిఆర్, కృష్ణాజిలాల్లోనూ బాలల పండుగలు నిర్వహిస్తున్నారు. డిసెంబరు 16 నుండి 22వ తేదీ వరకు ఈ రెండు జిల్లాల్లో నాలుగు చోట్ల బాలోత్సవాలు ఘనంగా జరిగాయి. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఉత్సవాల్లో మొత్తంగా 142 పాఠశాలల నుండి 16,550 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను, సృజనాత్మకతనూ ప్రదర్శించారు. మొత్తంగా 34 వేదికపై పోటీలు జరిగాయి. డిసెంబరు 16న గన్నవరం ద్వితీయ బాలోత్సవం జరిగింది. గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో కీర్తిశేషులు వల్లభనేని రమేష్ చంద్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 15 వేదికలపై పోటీలు నిర్వహించారు. 52 అంశాల్లో జరిగిన పోటీల్లో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని దాదాపు 54 పాఠశాలల నుండి సుమారు 2 వేల మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే డిసెంబరు 16,17 తేదీల్లో మచిలీపట్నంలోని హిందూ కళాశాల ఆడిటోరియంలో మూడో కృష్ణా బాలోత్సవం పిల్లల పండగ నిర్వహించారు. జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ఐదు వేదికలపై మొత్తం 32 ఈవెంట్లలో నిర్వహించిన పోటీల్లో 35 పాఠశాలల నుండి 1800 మంది పాల్గొన్నారు.

విశ్లేషణం

డిసెంబరు 19, 20, 21 తేదీల్లో విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం ఆరో పిల్లల పండుగ జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 200 పాఠశాలలకు చెందిన సుమారు 11,500 విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి ఆరు వేదికలపై 39 అకడమిక్, 16 కల్చరల్ విభాగాల్లో...మొత్తంగా 55 అంశాల్లో పోటీలు నిర్వహించారు. అలాగే డిసెంబరు 22న ఉయ్యూరు ద్వితీయ బాలోత్సవం నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన శ్రీనివాస విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగింది. సుమారు 33 పాఠశాలలకు చెందిన 1,250 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఎనిమిది వేదికలపై 39 అంశాల్లో పోటీలు నిర్వహించారు. బాలోత్సవాల్లో పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులతోపాటు ఇంకా వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు...ఇలా వేలాది మంది పోటీలను తిలకించేందుకు వచ్చారు. నిర్వాహకులకు తోడు పోటీల నిర్వహణకు వందలాది మంది వాలెంటీర్లుగా సేవలందించారు. అనేక మంది వివిధ రూపాల్లో తమ తోడ్పాటునందించారు. నేటి విద్యా వ్యవస్థలో ఆట పాటలతో కూడిన చదువు కరువైంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చదువుతోపాటు మానసిక వికాసం ఎంతో అవసరం. ఆ అవసరాన్ని గుర్తించిన నిర్వాహకులు బాలల ఉత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసానికి, వారిలోని సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో శ్రమించారు. విద్యార్థుల్లో ఉత్తేజం కలగడానికి బాలోత్సవాలు దోహదపడుతున్నాయి. పిల్లల ఆలోచనలను వికసింప చేసేవిధంగా కార్యక్రమాలు జరిగాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పురోగమిస్తున్న ఈకాలంలో పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. దీంతోవారి భవిష్యత్తుపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంటోంది. కానీ ఉత్సవాల్లో వేలాది మంది విద్యార్థులు ఆడుతూ పాడుతూ, కథలు చెబుతూ ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఆట, పాటలతో అలరించారు. చిన్నారులు తమ మెదడుకు పదును పెట్టారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. పలు అంశాల్లో ఒకరికొకరు నువ్వా నేనా అన్నట్లుగా ఆరోగ్యకరమైన వాతావరణలో పోటీ పడ్డారు. చిన్నారుల ప్రదర్శనలు ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకోవడమే కాకుండా అందరినీ ఆలోచింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మతకు అద్దంపట్టాయి. ఆద్యంతం ఆకట్టుకునే రీతిలో ప్రదర్శనలిచ్చి చూపరులను కట్టిపడేశారు. ఇటువంటి ఉత్సవాలు మరింతగా విస్తరించి చిన్నారుల్లోని సృజనాత్మకతను, ప్రతిభపాటవాలను ప్రదర్శించేందుకు వేదిక కావాలని ఆశిద్దాం.

- ఎం.బి.నాథన్

'ఆడుదాం ఆంధ్ర'పై ప్రదర్శన

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆడుదాం ఆంధ్ర జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నందిగామ పట్టణంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. నందిగామ గాంధీ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల క్రీడాకారులు, సచివాలయాల క్రీడాకారులు, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ జయరాం పేర్కొన్నారు. నందిగామ పట్టణ పురవీధుల్లో, నందిగామ మున్సిపల్ కమిషనర్, జయరాం ఆధ్వర్యంలో, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు క్రీడాకారుల సమక్షంలో ర్యాలీ చేశారు. నందిగామ పరిసర ప్రాంత క్రీడాకారులందరూ పాల్గొని ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నందిగామ ఎంపిడిఒ శ్రీనివాసరావు, నందిగామ ఎంఇఒ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయాలు ప్రారంభం

విస్సన్నపేట : ఈరోజు విస్సన్నపేట మండలంలోని నూతనంగా నిర్మించబడిన 2వ, 4వ గ్రామ సచివాలయాలు రెండింటినీ ప్రారంభించడానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో విసన్నపేట జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వర్‌రెడ్డి ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి, సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి, వైసిపి టౌన్ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు, ఎన్టీఆర్ జిల్లా వెసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ విస్సన్నపేట మండలం వైసిపి జెసి చైర్మన్ అనుమోలు శివబాజీ, ఎంపిడిఒ పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు జరిగిన ఐసిసిఐఎన్ఎస్-2023 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శనివారంతో ముగిసింది. 4 కీనోట్ అంశాలు, 60కి పైగా పరిశోధనా పత్రాల ప్రజెంటేషన్ జరిగాయి. ఈ కాన్ఫరెన్స్కు ఆన్లైన్లో ఇండియా, ఇండోనేషియా, కజకినిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, జపాన్, ఫిలిప్పీన్స్ దేశాల నుండి వారి పరిశోధనా పత్రాలను వివరించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా కె.ప్రదీప్, కె.దాస్ హెడ్ ఆఫ్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ ఐఐటి గౌహతి, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన

ప్రజాశక్తి - గంపలగూడెం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఓటింగ్ యంత్రాలపై మండల వ్యాప్తంగా, అవగాహన కల్పిస్తున్నారు. రెవెన్యూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం శనివారం పెనుగొలను పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత లలిత కుమారితో పాటు ఓటర్లు పాల్గొని ఓటింగ్ యంత్రాలను (ఇవిఎంలు) పరిశీలించారు. ఓటు ఎలా పోటీ ఎలా వేయాలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రాం ఇన్‌ఛార్జ్ ఎఎస్ఒ అక్బర్ భాష, విఆర్ఒ శ్రీధర్ పాల్గొన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమం వద్దకు వచ్చి ఆసక్తిగా ఓటింగ్ యంత్రాలను పరిశీలించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు సత్కారం

ప్రజాశక్తి - గంపలగూడెం : రైతులే గ్రామాలకు వెన్నెముకగా విజయవాడ పార్లమెంటరీ విభాగ తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకు రాజేశ్వరరావు తెలిపారు. రైతు శ్రమతోనే ప్రజలు పోషింపబడతారని ఉద్ఘాటించారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని పలు గ్రామాలకు సంబంధించిన రైతులను సత్కరించారు. తోటమూలలో ఉన్న టిడిపి కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రేఖలు వీరారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సత్కార గ్రహీతలు పాల్గొన్నారు.

మాన్యవర్ వివాహ కలెన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సరికొత్తగా మాన్యవర్ వివాహ కలెక్షన్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడారు. పండుగలు, వివాహాల సందర్భంగా ప్రత్యేకంగా వివాహ్ పేరుతో నూతన వస్త్రాల శ్రేణి ప్రారంభించినట్లు తెలిపారు.

నగరంలో బెంగళూరు ప్యాలెస్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో మణికంఠ ట్రేడ్ ఫెయిర్ వారి ఆధ్వర్యంలో 250 అడుగుల భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసిన బెంగళూరు ప్యాలెస్, చంద్రయాన్ 3 నమూనా ఎగ్జిబిషన్‌ను పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. బెంగళూరు ప్యాలెస్ అందాలను, విజయవాడ నగర ప్రజలకు తెలియజేసేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన సెట్టింగ్‌ను పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చంద్రయాన్- 3 నమూనాను ఏర్పాటు అభినందనీయమన్నారు. పండుగల సెలవులు నేపథ్యంలో చిన్నారులకు, నగరవాసులకు ఆహ్లాదాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించాలని ఆయన కోరారు ఎగ్జిబిషన్ నిర్వాహకులు కృష్ణ, అయ్యప్ప మాట్లాడుతూ బెంగళూరు ప్యాలెస్, చంద్రయాన్ -3 నమూనా ఎగ్జిబిషన్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్, సంక్రాంతి సెట్టింగ్, జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కలకత్తా జైపూర్, ఢిల్లీ, మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గాత్ర కచేరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారి సంగీత సభా కార్యక్రమాల్లో భాగంగా స్టార్ హాస్పిటల్స్ (హైదరాబాద్), ఘంటసాల ప్రభుత్వ సంగీత నత్య కళాశాలల సౌజన్యంతో శనివారం సాయంత్రం ఘంటసాల సంగీత నత్య కళాశాల కళావేదికపై జరిగిన చిట్టా దీపక్ గాత్ర సంగీత కచేరి సంగీత శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. వారసత్వ సంగీత సంపదను పరిరక్షిస్తున్న కుటుంబాల్లో నాలుగవ తరానికి చెందిన దీపక్ గానం ఆయన కషిని, ప్రతిభను, మనోధర్మాన్ని, బాణీని ప్రకటితం చేస్తూ సాగింది. రాగం, నెరవు, కల్పన స్వరాలలో ప్రతి కతిలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటూ పాడి వినిపించారు. కళ్యాణి వర్ణంతో ప్రారంభమైన వీరి గానం వరుసగా రీతిగౌళలో పరిపాలయమాం, హంసనాదంలో బంటురీతి కొలువు, శుద్ధధన్యాసిలో ఎంత నేర్చినా, శివరంజనిలో భో శంభో, మామవ మీనాక్షి, శ్రీనాదాది వంటి ఇత్యాది కతులను శతిలయలను పోషించుకుంటూ రసరమ్యంగా పాడి వినిపించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రస్తుతం సమాజంలో నెలకొన్న పరిస్థితుల దష్ట్యా విద్యతో పాటు విద్యార్థులు విభిన్న రంగాలలో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని ప్రముఖ క్రికెట్ ఆటగాడు దొడ్డపనేని కళ్యాణ కష్ణ విద్యార్థులకు ఉద్బోధించారు. ఎనికేపాడులోని శ్రీ విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా దొడ్డపనేని కళ్యాణ కృష్ణ పాల్గొని ప్రసంగించారు. క్రీడలు, సాహిత్యం, సాంస్కతిక రంగాలతో ప్రసారమాధ్యమాలు, వినోద, ఆతిధ్య రంగాలు కూడా దేశంలో అతిపెద్ద ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్నాయని గుర్తు చేశారు. సత్ప్రవర్తన కలిగిన వారికి సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. పాఠశాలలో విద్యుత్ తో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలు వంటివి కూడా విద్యార్థులకు బోధించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటివరకు వివిధ అంశాలలో పాఠశాల నిర్వహించిన పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా శ్రీ విజ్ఞాన విహార సొసైటీ కోశాధికారి కె.స్వయంభువు, పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ధర్నా

మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా రాణిగారితోట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సర్దుబాటు ఛార్జీల పేరుతో చార్జీలను పెంచొద్దని, విద్యుత్ భారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ భారంగా తయారైన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నాలుగేళ్ల కాలంలో విద్యుత్ చార్జీలు పెంచి రూ. 10 వేల కోట్ల భారాలను ప్రజలపై రుద్దారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి-మోడీ విద్యుత్ సంస్కరణల పేరుతో, విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి విద్యుత్ ఛార్జీలను దేశ వ్యాప్తంగా పెంచడానికి రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు. సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కృష్ణ, నగర కమిటీ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు తరలిన స్విమ్మర్లు

జగ్గయ్యపేట: మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు 24న డి.ఎస్.ఏ స్విమ్మింగ్ పూల్ కర్నూల్‌లో నిర్వహించే 6వ స్టేట్ పోటీలో పాల్గొనేందుకు ఎన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 మంది మహిళలు, 18 మంది పురుషులు. మొత్తం 33 మంది స్విమ్మర్స్ శనివారం బయలుదేరి వెళ్ళారు. జట్టు కోచ్ దంపతులు పొట్టాబత్తిన బత్తుల పాండురంగారావు, లక్ష్మి, ఆధ్వర్యంలో టీం మేనేజర్ అన్నం నీడి కళ్యాణ్ నాయకత్వం వహించారు. ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రత్యేకమైన ప్రోత్సాహం అందించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు వెళున్న క్రీడాకారులకు రాంకో సిమెంట్స్ వారు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారని డిఎస్ఏ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.